# ఏ డెవిల్ - ఏ స్త్రీ



MVS PUBLICATIONS

మధుబాబు

# ఎ డెవిల్ ఎ స్పై

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ముందుగా...

"ఢిల్లీలో చెలరేగిన 'జాంబీ'లను గురించి ఇన్వెస్టిగేట్ చేయటానికి పోయిన ముఖేష్ మంత్రవాది స్వామీజీకి లొంగిపోతాడు.  టుబుటూ అనే మతగ్రంథంలో అరాచకాలను రేకెత్తించి, ప్రపంచాన్నిఅల్లకల్లోలం చేసే మంత్ర తంత్రాలు వున్నాయి. ఆ గ్రంథాన్ని సంపాదించాలంటే ముఖేష్ సహాయం కావాలి స్వామీజీకి.

అతి కష్టం మీద, అంధకార శక్తులతో పోరాడి ముఖేష్‌ని స్వామీజీ చెరనుంచి తప్పిస్తారు షాడో, కులకర్ణిగారు. మాధురి, చంద్రకాంత్‌ల వద్ద రక్షణ తీసుకుంటారు.

ఆ రాత్రి ఏంజెల్ ఆఫ్  డెత్‌ని ప్రయోగిస్తాడు స్వామీజీ. కులకర్ణి గారి శక్తికి బెదిరిన ఆ మృత్యుశక్తి విరగబడి పూర్ణిమ నెత్తికొట్టి పోతుంది.

కక్షతో కవితని అపహరిస్తాడు స్వామీజీ. తనను వెంటాడే ప్రయత్నాలు చేస్తే కవితను చంపుతానని బెదిరిస్తాడు.

ముఖేష్ కోసం మేడ మీదకి పోయిన షాడోకు ముకేష్‌కి బదులు నేలమీద వ్రాయబడిన మెస్సేజి కనిపిస్తుంది. ముఖేష్ కనిపించడు. – "

ఇక చదవండి.

# ఎ డెవిల్ ఎ స్పై

"కవితకు పట్టిన దుస్థితికి కారణం నేను. పూర్ణిమ మరణించటానికి కారకుణ్ణి కూడా నేనే. నా మూలంగానే స్వామీజీ మీ అందరిమీదా పగబట్టాడు. నేను అతనికి లొంగిపోతే పరిస్థితులన్నీ చక్కబడతాయి. కవిత ప్రాణాలు దక్కుతాయి. ఈ భవనం చుట్టూ వాడి అనుచరులు నిఘా వేశే వుంటారు. నన్ను చూడగానే స్వామీజీ దగ్గిరికి తీసుకుపోతారు. గుడ్ బై...

ముఖేశ్."

అంతకు ముందు కులకర్ణిగారు నక్షత్రమండలాన్ని గీయటానికి వుపయోగించిన సుద్ద ముక్కతో ఆదరాబాదరాగా వ్రాసి పోయినట్లున్నాడు, అక్షరాన్నీ వంకరటింకరగా వున్నాయి.

అందరికంటే ముందు తేరుకున్నది షాడో ఒక్కడే.

కులకర్ణి గారి మాట వినగానే ఒక్క గంతులో కిటికీ దగ్గిరికి పరుగెత్తాడు.

కులకర్ణిగారు అడ్డుపడి, బలవంతానా పట్టుకుని నిలబెట్టారు.

"సార్... వదలండి సార్... ఎంతో దూరంపోయి వుండడు. స్వామీజీగాడి అనుచరులకు చిక్కకముందే పోయి పట్టుకుంటాను." ఆయన చేతులను వదిలించుకోవటానికీ ప్రయత్నిస్తూ అన్నాడు షాడో.

అతనా మాటలు అంటుండగానే, కొండ కింద ఏదో కారు కదిలిన శబ్దం వినవచ్చింది. ఇంజన్ రైజ్ అయింది. రెండు క్షణాలలో దూరంగా వెళ్ళిపోయిందా శబ్దం.

"అర్థం అయిందా రాజూ? మనం బంగ్లాలోనుంచి బయటకు అడుగుపెట్టిన మరుక్షణం తనకు తెలిసిపోతుందని బెదిరించాడు స్వామీజీ అది వట్టి బెదిరింపుకాదు. యీ బంగ్లా చుట్టూ వాడి మనుష్యులు వున్నారు. ముఖేష్ కనిపించిన మరుక్షణం పట్టుకుని కారులో బయలుదేరిపోయారు. ఇక నువ్వు అటూ యిటూ పరిగెత్తి ప్రయాసపడటంవల్ల ప్రయోజనం ఏముంది?"

కులకర్ణిగారి మాటలకు నిరుత్తరుడై నిలబడిపోయాడు షాడో. పదినిమిషాలు గడిచేదాకా గంభీరమైన నిశబ్దం ఆవరించుకున్నది ఆ గదిని.

"చంద్రకాంత్ అన్నట్లు మనవాళ్ళను పిలిచి బంగ్లాకి కాపలా అరేంజి చేసుకున్నా బాగుండేది సార్. మాయలు మంత్రాలు అని మడికట్టుకుని కూర్చున్నాం..."

జరిగిన సంఘటనలన్నీ షాడోను కృంగతీశాయి. నిరాశగా మాట్లాడటం ప్రారంభించాడు.

"తప్పు మీదికాదు రాజూ... నాది. అవివేకంతో వెనుకా ముందూ చూడకుండా మాట్లాడాను. నా మాటలు విని తనను నిందిస్తున్నాననుకొని ఈ సాహసానికి వడికట్టాడు ముఖేష్. ఐయామ్ సారీ ... రియల్లీ సారీ..." కిందికివచ్చి సోఫాలో కూలబడుతూ అన్నాడు చంద్రకాంత్.

మాధురి మాట్లాడటం మానివేసింది. జీవంలేని చూపులతో శూన్యంలోకి చూస్తూ నిలబడిపోయింది.

గోడనానుకుని నిలబడి కాలి బొటనవేలితో నేలమీద గీతలు గీస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు షాడో.

వారందరినీ చూసి ఏం మాట్లాడాలో అర్థంకాక తిక మక పడ్డారు కులకర్ణి. ఉన్నట్లుండి లేచినిలబడ్డాడు చంద్రకాంత్. "సార్... యింత జరిగినా మనం ఎవరిసాయమూ తీసుకోకుండా కూర్చోవటం బాగోలేదు. పోలీసులకు ఫోన్ చేసి వారికి రిపోర్టు చేస్తాను. ప్లీజ్...ఫర్ గాడ్ సేక్... నన్ను ఆపకండి" అన్నాడు.

సిగార్ వెలిగించుకుంటూ తలవూపారు కులకర్ణి.

"పోలీసులకు ఏమని చెప్తావ్?" అని ప్రశ్నించారు.

"నా బిడ్డని కిడ్ నాప్ చేశాడని." సమాధానం యిచ్చాడు చంద్రకాంత్.

"ఆల్‌రైట్. తర్వాత? స్వామీజీని వర్ణించి చెప్తావ్. బాగానేవుంది. చూడు చంద్రకాంత్... ఒక్క చూపుతోనే మాధురిని వశపరుచుకున్నంత పని చేశాడు స్వామీజీ. వెంటపడిన పోలీసులను ఆపలేడంటావా?"

"నువ్వు పోలీసులకు ఫోన్ చేసి వాళ్ళువచ్చి ఎంక్వైరీలు చేసి పరిశోధన ప్రారంభించేసరికి రోజులు పడ్తుంది. ఈ లోపల –"

"సార్!" అంటూ అరిచి ముందుకు గెంతాడు షాడో. "సార్... పూర్ణిమ మాట్లాడుతుండగా డిస్టర్బ్ చేశాను. రేపీపాటికి అస్సాంలో ఎవరితోనో మాట్లాడుతూవుంటాడు స్వామీజీ అని చెప్పింది పూర్ణిమ. మరొక్కసారి మాట్లాడించి అన్ని విషయాలు క్లియర్‌గా తెలుసుకోండి సార్. అస్సాంలో వాడు కలుసుకోబోయే వ్యక్తిని గురించి పూర్తి వివరాలు సేకరించండి. పోయి పట్టుకుందాం." అన్నాడు ఆత్రుతగా.

ఆ మాటలు మాధురిలో చలనం కలిగించాయి. ఆశగా చూసింది కులకర్ణిగారి వంక. చంద్రకాంత్ కూడా తన ఆలోచన మాని ఆసక్తిగా వినసాగాడు.

కులకర్ణిగారు మాత్రం పెదవి విరిచి తల అడ్డం తిప్పారు.

"లాభంలేదు రాజూ... పూర్ణిమ ఆత్మను తిరిగి ఆహ్వానించటం సాధ్యంకాని విషయం. ఆ పని ఒకే ఒకసారి చేయ వీలౌతుంది. రెండవసారి కుదరదు." అన్నారు.

షాడోలో రేకెత్తిన ఉత్సాహాన్ని తగ్గించలేక పోయాయా మాటలు.

"ఆల్‌రైట్ సార్ ... మీ మంత్రాలు పనిచేయవు కదూ! యిక నా మంత్రాలను ఉపయోగిస్తాను చూడండి. ఈ మంత్రాల ముందు స్వామీజీ ఎంతవరకూ నిలబడతాడో చూస్తాను..."అని గట్టిగా నవ్వుతూ ఫోన్ దగ్గిరికి పోయాడు.

"రాజూ ..రాజూ... ఎందుకలా నవ్వుతావ్..." అంటూ అతని బుజంమీద చెయ్యివేసింది మాధురి. అతని నవ్వు భయం కలిగించింది మాధురికి. మిగిలిన యిద్దరూ కొంచెం ఆనీజీగా చూశారు షాడో వంక.

రిసీవర్ అందుకుంటూ మాధురి బుజంతట్టాడు షాడో. "డోన్ట్ వర్రీ మాధురీ. నాకు పిచ్చి ఎక్కలేదు. బ్రహ్మాండమైన అయిడియా ఒక పావుగంట ఆలస్యంగా వచ్చిందే, అని నవ్వుతున్నా. అంతకంటె మరేంలేదు." అంటూ ట్రంక్ ఎక్స్ఛేంజి నెంబర్ డయల్ చేసి ఒక నెంబర్ యిచ్చాడు. లైట్నింగ్ కాల్ బుక్ చేయమని రిక్వెస్ట్ చేశాడు.

ఐదు నిముషాలలో కనెక్షన్ వచ్చింది. రింగ్ చేసి పిలిచారు ట్రంక్ ఎక్స్ ఛేంజి సిబ్బంది.

"హల్లో... ఎవరు? గంగారాం?" అన్నాడు షాడో అవతలి కంఠాన్ని వినగానే. గంగారాం[1] షాడో స్నేహితుడు. అస్సాంలోవున్న కోస్గిల్ సిటీలో నివసిస్తూ వుంటాడు. అతనుచేసే వ్యాపారంలో ఇల్లీగల్ వ్యాపారాలు కూడా వున్నాయి.

"కౌన్? అరే షాడోభాయ్! క్యా బాత్ హై?" షాడో కంఠాన్ని గుర్తుపట్టి ఆనందంగా ప్రశ్నించాడు గంగారాం.

"గంగారామ్! నేను చెప్పే విషయాలు జాగ్రత్తగా విని గట్టిగా గుర్తుపెట్టుకో." అంటూ స్వామీజీని వర్ణించి చెప్పాడు షాడో.

"గంగూ... వీడితోపాటు మా ముఖేష్ కూడా వున్నాడు. నా స్నేహితులకు చెందిన మూడేళ్ళ పాపకూడా వుంది. మాకు తెలిసినంతవరకూ అస్సాంలో మార్బుల్ సిటీకి చేరుకుంటాడు రేపు యిదే సమయానికి. నీ అనుచరుల నందరినీ హెచ్చరించు. కావాలంటే కొత్తవాళ్ళను నియమించు. ఎంత డబ్బు అయినా సరే... వాడిని మార్బుల్ సిటీ లిమిట్స్ లోనే ఆపి ముఖేష్‌నీ పాపనీ పట్టుకోవాలి. అర్థం అయిందా?" అని అడిగాడు.

రెండు క్షణాలు మౌనంగా వుండి ఆ మాటలను మననం చేసుకున్నాడు గంగారాం.

[1] మధుబాబు రచన "కిస్ మీ డార్లింగ్" లో గంగారాంని గురించి వివరించబడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1947**

* * *

**Read other books of Madhu Babu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20**